# దశ

నిజం.. నిర్భయంగా..

WWW.DASHANEWS.COM

గురువారం 21 08 2025


సంపుటి 1 సంచిక 113

పేజీలు : 02

UDYAM / TS-09-0148996


## చరిత్రలో ఈ రోజు





1988: జాతీయ వృద్ధుల దినోత్సవం

1914: తెలుగు సినిమా సంగీత దర్శకుడు, నిర్మాత ఆదినారాయణరావు జననం (మ. 1991).

1927: భారత స్వాతంత్ర్య సమరయోధుడు, నిజాం విమోచనోద్యమకారుడు భీంరెడ్డి సత్యనారాయణరెడ్డి జననం

1940: భారతీయ చిత్రకారుడు లక్ష్మా గౌడ్ జననం.

1978: తెలుగు సినిమా నటీమణి భూమిక చావ్లా జననం

1986: జమైకా దేశానికి చెందిన పరుగు వీరుడు ఉసేన్ బోల్ట్ జననం.

1992: కె.ఆర్.నారాయణన్ భారత ఉప రాష్ట్రపతి గా బాధ్యతలు

2006: భారతీయ షెహనాయ్ విద్వాంసుడు ఉస్తాద్ బిస్మిల్లాఖాన్ మరణం . (చిత్రంలో)



## మద్యం దుకాణాల టెండర్లకు నోటిఫికేషన్ విడుదల

తెలంగాణలో మద్యం దుకాణాల ఆశావాహులకు రాష్ట్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. రాష్ట్రవ్యాప్తంగా మద్యం దుకాణాల టెండర్ల దరఖాస్తుకు ఆబ్కారీ శాఖ బుధవారం నోటిఫికేషన్ విడుదల చేసింది. అలాగే, దరఖాస్తుల ఫీజు కూడా భారీగా పెంచేసింది. దరఖాస్తు ఫీజు రూ.2లక్షల నుంచి రూ.3లక్షలకు పెంచినట్లు పేర్కొంది. వచ్చే రెండేండ్ల కాల పరిమితి (2025 డిసెంబర్ నుంచి 27 నవంబర్ వరకు)కి కి సంబంధించి లాటరీ పద్ధతి ద్వారా మద్యం దుకాణాల లైసెన్సులను ఎంపిక చేయనుంది. మద్యం దుకాణాల కేటాయింపులో గౌడ్‌లకు 15 శాతం, ఎస్సీలకు 10 శాతం, ఎస్టీలకు 5 శాతం రిజర్వేషన్లను ప్రభుత్వం కల్పించనుంది. మద్యం దుకాణాలకు 6 శ్లాబ్‌లలో ఎక్సైజ్ శాఖ లైసెన్స్‌లు జారీ చేయనుంది.

దశ, హైదరాబాద్

## నైట్ ఎకానమీని పెంచుతూ
# విశ్వనగరం చేస్తాం

**అందుకు తగ్గట్టుగానే హైదరాబాద్‌ను తీర్చిదిద్దే ప్రణాళికలు : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**గచ్చిబౌలిలో సమీకృత సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల భవన సముదాయాలకు శంకుస్థాపన**




**దశ, రంగారెడ్డి :** ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడానికి రాష్ట్రంలోని ప్రభుత్వ కార్యాలయాలను సంపూర్ణంగా ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. నూతన సాంకేతిక పరిజ్ఞానంతో ప్రపంచంతో పోటీ పడే విధంగా ప్రభుత్వ కార్యాలయాలు రూపుదిద్దుకోవాలని చెప్పారు. గచ్చిబౌలిలోని తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్మెంట్ సమీపంలో రంగారెడ్డి జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయ భవనంతో పాటు సమీకృత సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల భవన సముదాయాలకు మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు , పొంగులేటి శ్రీనివాసరెడ్డి తో కలిసి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా భవన సముదాయాల నిర్మాణ సామగ్రిని పరిశీలించారు. అనంతరం 'ప్రజా పాలన - ప్రగతి బాట' సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ప్రభుత్వ కార్యాలయాల ప్రక్షాళన, మూసీ పునరుజ్జీవం, మధ్య తరగతి ప్రజలకు రాజీవ్ స్వగృహ గృహ నిర్మాణం, నైట్ ఎకానమీని పెంచుతూ విశ్వనగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దడానికి సంబంధించిన ప్రణాళికలను సమగ్రంగా వివరించారు. "ప్రభుత్వ కార్యాలయాలు ముఖ్యంగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో పరిస్థితులు దారుణంగా ఉన్నాయి. ఏటా 15 వేల కోట్ల రూపాయల ఆదాయం సమకూర్చే స్టాంపులు రిజిస్ట్రేషన్ శాఖకు ప్రజలు కోట్ల రూపాయల పన్నులు చెల్లిస్తున్నారు. ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చుతున్న వారు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు వస్తే వారిని ఏదో తప్పు చేసిన దోషుల్లా చూసే పరిస్థితి ఉంది. హైదరాబాద్ కోర్ అర్బన్

..మిగతా 2వ పేజీలో →


## హైదరాబాద్లో పెరగనున్న
# రిజిస్ట్రేషన్ ధరలు

**స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ తుది కసరత్తు..**

**ప్రక్రియ త్వరగా మంత్రివర్గ సమావేశంలో ఆమోదం...**

**ఈ కొత్త రేట్లు 30 నుంచి 50 శాతం వరకు పెరిగే అవకాశం..**

**సంవత్సరానికి అదనంగా ₹2,000 కోట్ల నుంచి ₹2,500 కోట్ల వరకు ఆదాయం..?**




**దశ, హైదరాబాద్ :** తెలంగాణలో త్వరలోనే భూముల విలువ పెరగనుంది. భూముల ధర సవరించడంలో భాగంగా స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ తుది కసరత్తు చేస్తోంది. ఇటీవల జరిగిన రెవెన్యూ శాఖ సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి భూముల రిజిస్ట్రేషన్ ధర పెంపునకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. దీంతో మొదటగా కోర్ అర్బన్ రీజియన్‌లో భూముల విలువను సవరించే ప్రక్రియ దాదాపు మొదలైంది. ఈ ప్రక్రియ త్వరగా పూర్తిచేసి మంత్రివర్గ సమావేశంలో ఆమోదం తెలుపుతారు. మొదటగా కోర్ అర్బన్ రీజియన్‌లో కొత్త విలువను అమల్లోకి తెస్తారని సమాచారం. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సుమారు ఒక సంవత్సరం విరామం తర్వాత, హైదరాబాద్ కోర్ అర్బన్ రీజియన్ లో ఆస్తి రిజిస్ట్రేషన్ విలువల పునఃసమీక్షను ప్రారంభించింది. ఈ కొత్త రేట్లు 30 నుంచి 50 శాతం వరకు పెరిగే అవకాశం ఉంది. దీనివల్ల అధికారిక రిజిస్ట్రేషన్ విలువ పెరగడంతో పాటు ప్రస్తుత మార్కెట్ ధరలకు మధ్య ఉన్న వ్యత్యాసాని తగ్గించడమే రేవంత్ సర్కార్ లక్ష్యం. ఔటర్ రింగ్ రోడ్ పరిధిలోని కోర్ అర్బన్ రీజియన్ రాష్ట్రంలోని స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖకు సుమారు 60 శాతం నుంచి 70 శాతం ఆదాయాన్ని అందిస్తోంది. 2021లో చివరిసారిగా రిజిస్ట్రేషన్ రేట్లు పెంచినప్పటికీ కోకాపేట్, గచ్చిబౌలి, నానక్‌రాంగూడ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ వంటి ప్రముఖ ప్రాంతాలలో ఉన్న ప్రస్తుత మార్కెట్ ధరలతో పోలిస్తే చాలా తక్కువగా ఉన్నాయి. ఈ వ్యత్యాసంతో రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయం తగ్గడంతో పాటు రిజిస్ట్రేషన్ చేసుకునే వారు, అమ్మేవారు తక్కవ ధరలు

..మిగతా 2వ పేజీలో →



## రాజీవ్ గాంధీకి నివాళులర్పించిన సీఎం రేవంత్

**దశ, హైదరాబాద్:** మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా సెక్రటేరియట్ వద్ద రాజీవ్ గాంధీ విగ్రహానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, మాజీ ఎంపీలు వీహెచ్, అంజన్ కుమార్ యాదవ్, మండలి ఛీఫ్ విప్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, కాంగ్రెస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



## క్రీడాకారులు అంతర్జాతీయ పోటీల్లో సత్తా చాటాలి: మంత్రి శ్రీహరి

**దశ, ఎల్బీనగర్ :** క్రీడాకారులు కసి, పట్టుదలతో క్రీడల్లో రాణించి, అంతర్జాతీయ పోటీల్లో సత్తా చాటాలని రాష్ట్ర క్రీడలు, పశుసంవర్ధక శాఖల మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. క్రీడలను ప్రోత్సాహించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 2025 స్పోర్ట్స్ పాలసీని తెచ్చారని ఆయన తెలిపారు. మాజీ ప్రధాని రాహుల్ గాంధీ జయంతి సందర్భంగా రాజీవ్ గాంధీ ఖేల్ ఉత్సవ 3కే రన్ నిర్వహించారు. కొత్తపేటలోని ఓమ్ని హాస్పిటల్ నుంచి సరూర్ నగర్ ఇండోర్ స్టేడియం వరకు 3కే రన్ నిర్వహించారు. ర్యాలీలో కాంగ్రెస్ ఎల్బీనగర్ నియోజకవర్గం ఇన్ చార్జి మధుయాష్కీగౌడ్, తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికారిక సంస్థ చైర్మన్, రంగారెడ్డి జిల్లా అబ్జర్వర్ శివసేనా రెడ్డి, ఎమ్మెల్సీ దయానంద్ గుప్తా, టీపీసీసీ సభ్యుడు దేప భాస్కర్ రెడ్డితో కలిసి మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులు ఉద్దేశించి మాట్లాడారు. సరూర్ నగర్ స్టేడియంలో జిమ్ ఇతర వసతులు కల్పించడానికి రూ. 200 కోట్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. క్రీడాకారులు తమ నైపుణ్యాన్ని బయటికి తీసి దేశానికి వన్నె తెచ్చే విధంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. క్రీడాకారులకు అవకాశాలు మాటిమాటికి రావని, అవకాశాలు వచ్చినపుడే తన శక్తి చూపించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా క్రీడాలఅధికారి వెంకటేశ్వర్ రావు, ట్రెజరర్ రాజశేఖర్ రెడ్డి, కోచ్ లు విజయ్ కుమార్, సాయిబాబా, రమాదేవి, యాదయ్య, జనయ్ సింగ్, కిశోర్, సైదులు, శ్రీకాంత్, కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి, పున్న గణేష్‌నేత, బండి మధుసూదన్ రావు, శంకర్ యాదవ్, గణేష్ రెడ్డి, ధనరాజ్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, దేవాలయ కమిటీల డైరెక్టర్లు, మహిళా, సేవాదళ్ , యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణి మృతికి కారణమైన ఏడుగురు అరెస్ట్

**దశ సూర్యాపేట ప్రతినిధి :** లింగనిర్ధారణ నేరమని, అర్హత లేకుండా వైద్యం చేస్తే కఠిన చర్యలు తప్పవని సూర్యాపేట డి ఎస్ పి ప్రసన్న కుమార్ హెచ్చరించారు. బయగల శ్రీను భార్య విజిత మూడవ సారి గర్భం దాల్చడంతో అప్పటికే ఇద్దరు ఆడపిల్లలు ఉండడంతో ఖమ్మంలో లింగ నిర్ధారణ పరీక్షలు చేసి ఆడపిల్ల అని తెలవడంతో తుంగతుర్తి మండల కేంద్రానికి చెందిన ఆర్ ఎం ఎంపీ డాక్టర్ బండి శ్రీనివాస్ ను సంప్రదించగా అబార్షన్ చేయాలని సూచించారనీ ఆయన తెలిపారు. ఆర్.ఎం.పి డాక్టర్ బండి శ్రీనివాస్, మరో ఆర్ఎంపి డాక్టర్ పానుగంటి సతీష్ తో కలిసి గర్భవతి కి అబార్షన్ చేయడంతో వైద్యం వికటించి మృతి చెందిందని తెలిపారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తున్న ఖమ్మం జిల్లా కేంద్రం లో ని కల్పన క్లినిక్లో పోలెంపల్లి కల్పన ను, తుమ్మచెర్ల గ్రామానికి చెందిన నర్సు అరుణనీ, స్కానింగ్ చేస్తున్న అశోకుని, లింగ నిర్ధారణ పరీక్ష చేసే స్కానర్ ఏర్పాటు చేసిన పులి వీరభద్ర రావు నీ అదుపులోకి తీసుకున్నామన్నారు.



## హుజూరాబాద్‌లో ఈటల రాజేందర్‌కు షాక్
## బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ నేతలు

**దశ, హుజూరాబాద్:** హుజూరాబాద్ రాజకీయాల్లో బీజేపీకి మరో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఈటల రాజేందర్‌కు అత్యంత సన్నిహితులుగా భావించే పలువురు ముఖ్య బీజేపీ నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సమక్షంలో ఈ చేరికలు జరిగాయి. జూపాక సింగిల్ విండో చైర్మన్ అనుమళ్ల శామ్‌సుందర్ రెడ్డి, కట్కూరి మల్లారెడ్డి, కట్కూరి కోమల్ రెడ్డి (ఉప సర్పంచ్), అనుమళ్ల రాజిరెడ్డితో సహా మరికొంతమంది నాయకులు బీజేపీని వీడి బీఆర్ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి నాయకత్వం, తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనపై నమ్మకంతోనే తాము పార్టీ మారినట్లు వారు తెలిపారు. బీజేపీ ప్రజలకు చేసిందేమీ లేదని, హుజూరాబాద్ అభివృద్ధి కేవలం కౌశిక్ రెడ్డితోనే సాధ్యమని వారు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ, హుజూరాబాద్ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అందరితో కలిసి పనిచేస్తామని చెప్పారు. ఈ చేరికలు బీఆర్ఎస్‌కు మరింత బలాన్ని చేకూర్చాయని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ ఘన విజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## జీహెచ్ఎంసీ కార్యాలయం ముట్టడి : గ్రీన్ పార్క్ కాలనీ వాసుల ఆందోళన

**దశ, ఎల్బీనగర్:** తమ సమస్యలను పరిష్కరించాలని జీహెచ్ఎంసీ ఎల్బీనగర్ జోనల్ కార్యాలయాన్ని బుధవారం లింగోజిగూడ డివిజన్ లోని గ్రీన్ పార్క్ కాలనీవాసులు ముట్టడించారు. సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కాలనీ సంఘం అధ్యక్షుడు జగన్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రీన్ పార్క్ కాలనీలో వరద నీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. మురుగునీరు బయటికి పొంగి కాలనీ మొత్తం మురికి కూపంగా మారుతుందన్నారు. చిన్న పిల్లలు, వృద్ధులు అనారోగ్యానికి గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం కాలనీ సమస్యలను పరిష్కరించాలని జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ కు వినతిపత్రం అందజేశారు. త్వరలోనే గ్రీన్ పార్క్ కాలనీ లో పర్యటించి సమస్యలపై అధ్యయనం చేస్తామని, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని జోనల్ కమిషనర్ హామీ ఇచ్చారు.



## ఓరియెంటేషన్ ప్రోగ్రాంకు రంగనాథ్

**దశ,ఓయూ:** ప్రపంచంలోజరుగుతున్నమార్పులకుఅనుగుణంగా విద్యార్థులు నూతన టెక్నాలజీని పెంపొందించుకోవాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ విద్యార్థులకు సూచించారూ. ఉస్మానియా యూనివర్సిటీ లో ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం విద్యార్థులకు ఓరియెంటేషన్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్, ఉస్మానియా యూనివర్సిటీ విసి కుమార్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎప్పుటికప్పుడు టెక్నాలజీని పెంపొందించుకుంటూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు.



## హుజురాబాద్‌లో ఘనంగా ఫోటోగ్రఫీ డే వేడుకలు

**దశ, హుజురాబాద్ :** ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని హుజురాబాద్ మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ స్థానిక క్లబ్లో ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సిరి రవి, సౌత్ ఇండియా ప్రతినిధి రాజేష్ రెడ్డి, రాష్ట్ర అసోసియేషన్ ముఖ్య సలహాదారు కేదార్ రెడ్డి, మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మాచర్ల రాజు హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని మండల అధ్యక్షులు తలకొక్కుల,హరిప్రసాద్, ప్రధాన కార్యదర్శి చిరంజీవి, కోశాధికారి మధుకర్, గౌరవ అధ్యక్షులు రాజేందర్, జిల్లా సభ్యులు రాజేష్, మురళి మోహన్, ఉపాధ్యక్షులు యాకుబ్, కుమార్, అలాగే సభ్యులు రాజేష్, రాజు, శ్రీశైలం, వెంకటయ్య, ప్రసాద్ మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు

## ప్రభుత్వ జూనియర్ కాలేజీలో అదనపు కలెక్టర్ ఆకస్మిక పర్యటన



**దశ, హుజురాబాద్:** హుజూరాబాద్లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను కరీంనగర్ జిల్లా అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకాడే బుధవారం రోజు సందర్శించారు. 'అమ్మ ఆదర్శ కమిటీ' ఆధ్వర్యంలో జరుగుతున్న చిన్నపాటి మరమ్మత్తు పనులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా కాలేజీ ప్రిన్సిపాల్ వి. ఆంజనేయ రావు, విద్యార్థులకు అవసరమైన సమావేశ మందిరం, గ్రిల్స్, మెట్లు, ఫ్యాన్లు, విద్యుత్కు సంబంధించిన పనుల గురించి అదనపు కలెక్టర్కు వివరించారు. ఈ పర్యటనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, లెక్చరర్లు, లైబ్రేరియన్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు

## రావిపహాడ్‌లో గ్రామపంచాయతీ వర్కర్ లక్ష్మీనారాయణకు నివాళులు



**దశ, మోతే:** సూర్యాపేట జిల్లా మోతె మండలం రావిపహాడ్ గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ వర్కర్ పొడపంగి లక్ష్మీనారాయణ గుండెపోటుతో దురదృష్టవశాత్తు మృతిచెందారు. ఈ సందర్భంగా గ్రామంలో శనివారం ఆయన స్మారకార్థం కార్యక్రమం నిర్వహించారు. వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు, సిఐటియు మండల కన్వీనర్ దోసపాటి శ్రీను, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి ఎలుగు మధు, సిపిఎం నాయకులు పొడపంగి ఈదయ్య, గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు చిట్యాల రవిచంద్ర, గ్రామపంచాయతీ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు పెట్టుబడి ఖర్చులు తగ్గించేలా చర్యలు

❖ సహాయ వ్యవసాయ సంచాలకులు జి. సునీత




**దశ, హుజూరాబాద్:** నూతన వ్యవసాయ పద్ధతులు, పర్యావరణ పరిరక్షణ, మరియు రైతులకు పెట్టుబడి ఖర్చులు తగ్గించాలనే లక్ష్యంతో వ్యవసాయ శాఖ, హుజూరాబాద్ డివిజన్ ఇఫ్కో సహకారంతో నానో ఎరువులపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హుజూరాబాద్ డివిజన్లోని ఇన్పుట్ డీలర్లు మరియు అభ్యుదయ రైతులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సహాయ వ్యవసాయ సంచాలకులు జి. సునీత మాట్లాడుతూ, సంప్రదాయ యూరియా,డీఏపీల వాడకం వల్ల నేల,నీరు కలుషితమై, పెట్టుబడి ఖర్చులు పెరుగుతున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ ఏడీఏ జి. సునీత, ఇఫ్కో జిల్లా మేనేజర్ బాలాజీ, మండల వ్యవసాయ అధికారులు సూర్యనారాయణ, గణేష్, వైదేహి, భూమిరెడ్డి, ఖాదర్ హుస్సేన్, ఏఈవో నిఖిల్, ఎరువుల డీలర్లు, అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

# ఐటి విప్లవ పితామహుడు రాజీవ్ : కొంగర

❖ ఆరుట్ల, నోముల గ్రామాల్లో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి కార్యక్రమాలు



**దశ, మంచాల :** ఐటీ విప్లవ పితామహుడు, రాజీవ్ గాంధీ అని ఆధునిక భారత రూపకల్పన కోసం ఆయన విశేషంగా కృషి చేశారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు బుధవారం మాజీ ప్రధానమంత్రి భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ 81వ జయంతి వేడుకలను మంచాల మండల పరిధిలోని కాంగ్రెస్ పార్టీ ఆరుట్ల గ్రామ శాఖ అధ్యక్షకార్యదర్శులు రావుల భాషయ్య దాసరమోని రమేష్ నోముల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షకార్యదర్శులు పల్లాటి రవీందర్ కందకట్ల ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్, మాజీ సర్పంచ్ లు అనంగల్ల యాదయ్య, వల్లూరి ముత్యమయ్య, మోహన్ నాయక్, మాజీ ఎంపీటీసీ పల్లాటి జయానందం, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడిమల్ల చంద్రయ్య, మార సురేష్, అంతటి రాజుగౌడ్, పాశం వెంకటేష్, పంబాల బుగ్గరాములు, జైపాల్ రెడ్డి, చెరుకు నర్సింహా, బుట్టి కృష్ణ, మార లక్ష్మణ్, కంబాలపల్లి బుగ్గరాములు, తలారి కృష్ణ, పల్లాటి జంగయ్య, గంట కృష్ణ, రియాజ్, కసరమోని జంగయ్య, పల్లాటి బాలయ్య, ఉదుతల లక్ష్మయ్య, మేగవత్ లక్ష్మా, లచ్చురెడ్డి, తవిటి యాదగిరి, ఎన్నిదుల మహేష్, ఆర్ల శ్రీకాంత్, కసరమోని రాజేష్ యాదవ్, ఆరుట్ల యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు దాసరమోని అశోక్ నోముల, యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు మాధరమోని హరీష్, భాస్కర్, రైనా మంకు, ప్రవీణ్, చీరాల జంగయ్య ,ఎండి అశ్రఫ్, ప్రశాంత్, రవి, రమేష్, కావలి కుమార్, సుంకరి దానయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలుగా తాడూరి లత

❖ ప్రదాన కార్యదర్శిగా సుజాత, కోశాధికారిగా పుష్పలత





**దశ, హుజురాబాద్ :** హుజురాబాద్ మండలం చెల్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో పనిచేస్తున్న ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటీయూ అనుబంధ) ఎన్నికలు బుధవారం హుజురాబాద్ పట్టణంలో జరి గాయి. ఈ ఎన్నికలకు జిల్లా సిఐటియు కార్యదర్శి ఎడ్ల రమేశ్, ఆశావర్కర్ల యూనియన్ జిల్లా కార్యదర్శి మారెళ్ళ లత హాజరై ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. మండలంలో మొత్తం 59 మంది ఆశావర్కర్లు ఉండగా, వారిలో 56 మంది ఈ ఎన్నికల్లో పాల్గొన్నారు , వీరిలో 56 మంది ఓట్లు తాడూరి లత కు (కాట్రపల్లి) వేసి అధ్యక్షురాలుగా గెలిపించారు. సంపూర్ణ మెజారిటీతో లత ఘన విజయం సాధించింది. ప్రధాన కార్యదర్శిగా సుజాత (శాలపల్లి), కోశాధికారిగా పుష్పలత (పోతిరెడ్డి పేట) కార్యవర్గ సభ్యులుగా జంగ అరుణ ( బోర్నపల్లి), జంగ రమాదేవి (బోర్నపల్లి)తో పాటు పలువుర్ని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా తాడూరి లత మాట్లాడుతూ వైద్య ఆరోగ్య , కుటుంబ సంక్షేమ శాఖ పరిదిలో 20 ఎళ్ళుగా గ్రామాల్లో చాలి చాలని పారితోషికంతో పనిచేస్తూన్న ఆశావర్కర్లపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిన్నచూపు చూస్తూన్నాయని మండి పడ్డారు. ఆశా వర్కర్ల న్యాయమైన హక్కుల సాధనకు పోరాటం చేస్తానని అన్నారు. ఈఎస్ఐ, పిఎఫ్, ప్రమాద భీమా, రిటైర్మెంట్ బెనిఫిట్ ,ఫిక్స్డ్ వేతనం, సాధించుకునేంత వరకు పోరాటం అగదని అన్నారు. ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులకు ఇంటి స్థలాలు ఇవ్వాలి: డాక్టర్ చీమ శ్రీనివాస్

**దశ, ఎల్బీనగర్:** తెలంగాణ ప్రభుత్వం తన ఎన్నికల హామీలో ఇచ్చిన విధంగా తెలంగాణ ఉద్యమకారులకు ఇంటి స్థలాలు ఇవ్వాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ఏఐసీసీ నాయకుడు, ఎంపీ రాహుల్ గాంధీకి లేఖ రాశారు. ఉద్యమకారులకు 250 ఇంటి గజాల స్థలం ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ నెరవేర్చాలని కోరారు. ఈ మేరకు రాహుల్ గాంధీకి ఉద్యమకారులు ఉత్తరాలు రాశారు. ఇందులో భాగంగా ఎల్బీనగర్ లోని జయశంకర్ సార్, శ్రీకాంతాచారి విగ్రహం వద్ద నివాళులర్పిస్తూ ఎల్బీనగర్ పోస్ట్ ఆఫీస్ లో పోస్ట్ కార్డులు పోస్ట్ చేశారు. కార్యక్రమంలో టీయూఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జెనిగె విష్ణువర్ధన్, రంగారెడ్డి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కొంతం యాదిరెడ్డి, దక్షిణ తెలంగాణ కన్వీనర్ దుగాన్ని శ్యామల, ఎల్బీనగర్ కన్వీనర్ భాను ప్రకాశ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రెడ్డి మాల కృష్ణ, ఉద్యమకారులు సల్వాచారి, వర్మ తదితరులు పాల్గొన్నారు.

# ...విశ్వనగరం చేస్తాం

మొదటి పేజీ తరువాయి

రీజియన్‌లో 39 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉంటే, సదుపాయాలు లేక దారుణంగా ఉన్నాయి. రాష్ట్రంలో 144 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో సంవత్సరానికి 19 లక్షల డాక్యుమెంట్లు చేస్తున్నారు. ఈ కార్యాలయాల్లో వసతులు పెంచడం వల్ల ప్రభుత్వానికి ఆదాయమే కాకుండా గౌరవం కూడా పెరుగుతుంది.

గచ్చిబౌలిలో 3 ఎకరాల విస్తీర్ణంలో నిర్మిస్తున్న ఈ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వచ్చే రాష్ట్ర అవతరణ దినోత్సవం నాటికి పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలి. కార్యాలయాలాల్లో ఆధునిక సాంకేతికతను వినియోగించి గంటల కొద్ది నిరీక్షించే పనిలేకుండా టైమ్ స్లాట్ ప్రకారం పనులు ప్రజలకు పనులు పూర్తి కావాలి. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద అపర్ణ గ్రూప్ 30 కోట్ల రూపాయలు వెచ్చించి ఈ కార్యాలయం నిర్మాణానికి ముందుకు రావడం పట్ల సంస్థ ఎండీ ఉదయ్ కి అభినందనలు తెలిపారు. మిగతా కార్యాలయాలను కూడా ఇదే స్ఫూర్తితో మంత్రులు చొరవ తీసుకుని పూర్తయ్యేలా చూడాలి. ఈ కార్యక్రమంలో శాసనమండలి విప్ పట్నం మహేందర్ రెడ్డి , నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి ,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి తో పాటు ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## సూర్యాపేట పట్టణ పోలీసుల అధ్వర్యంలో గణేష్ ఉత్సవ కమిటీ శాంతి సమావేశం

**దశ సూర్యాపేట ప్రతినిధి :** సూర్యాపేట జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో, గణేష్ ఉత్సవాల సందర్భంగా ప్రజల భద్రత మరియు శాంతి పరిరక్షణకు సంబంధించి ఈరోజు సూర్యాపేట పట్టణ కేంద్రంలో గల రవి మహల్ పంక్షన్ హాల్ నందు సూర్యాపేట పట్టణ, సూర్యాపేట రూరల్ పరిసర ప్రాంత గణేష్ ఉత్సవ కమిటీలకు అవగాహన సదస్సు నిర్వహించబడింది ఈ కార్యక్రమానికి ఆర్ డి ఓ వేణుమాధవ్, డి ఎస్ పి ప్రసన్న కుమార్ హాజరై మాట్లాడారు. పట్టణంలో గణేష్ మండపాల ఏర్పాట్లు, నవరాత్రి ఉత్సవాలు నిర్వహణలో ప్రజలు, భక్తులు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. సమన్వయంతో పనిచేస్తున్నామని ప్రభుత్వంపరంగా ఏర్పాట్లు చేస్తున్నాము అన్నారు. అన్ని రకాల అనుమతులు తీసుకోవాలి అన్నారు. ఉత్సవాల సమయంలో ప్రజలు, ఉత్సవ కమిటీలు, మరియు పోలీస్ శాఖ పరస్పర సహకారంతో శాంతియుతంగా ఉత్సవాలు నిర్వహించుకోవాలని



సూచించారు. ఈ సమావేశం లో ఎం ఆర్ ఓ కృష్ణయ్య, ఎలక్ట్రిసిటీ ఈ ఈ , ఫైర్ అధికారి జాణయ్య, మున్సిపల్, ఎక్సైజ్, ఫిషరిష్ అధికారులు, శానిటరీ ఇన్స్పెక్టర్, ఉత్సవ కమిటీ సభ్యులు రాజేశ్వరరావు, వెంకన్న, రమేష్, నరసింహ, రుక్మారావు, లింగయ్య, పాండురంగ చారి, పట్టణ సిఐ వెంకటయ్య, రూరల్ సీఐ రాజశేఖర్, ఎస్ఐలు ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అకాల వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

❖ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పులుసు సత్యం.

**దశ నాగారం :** మండల పరిధిలోని పలు గ్రామాలలో అకాల వర్షాల మూలంగా వరి పంట నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని ప్రభుత్వం, అధికారులు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పులుసు సత్యం డిమాండ్ చేశారు. బుధవారం నాగారం మండల పరిధిలోని డి. కొత్తపల్లి గ్రామంలో జరిగిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల వరుసగా కురుస్తున్న వర్షాల మూలంగా చెరువులు అలుగు పోసి వరి పంట పొలాలు వేలాది ఎకరాలలో నీట మునిగాయని అన్నారు. ప్రభుత్వం, అధికారులు వెంటనే నష్టపోయిన వరి పంటలను పరిశీలించి నష్టపోయిన వరి పంటకు ఎకరాకు 20వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.



సూర్యాపేట జిల్లాలో నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఆగస్టు 21నుండి 31 వరకు సర్వేలు నిర్వహించి, సెప్టెంబర్ 1నుండి 10వరకు ప్రజాసమస్యలపై గ్రామ సచివాలయాలు, మండల కార్యాలయం ముందు వేలాది మంది ప్రజలను సమీకరించి ధర్నాలు నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి దేవరకొండ యాదగిరి, మండల కమిటీ సభ్యులు కడియం కుమార్, గుడిపురి వెంకటేశ్వర్లు, మల్లయ్య, రాములు పాల్గొన్నారు.







# సూర్యాపేటలో రాజీవ్ జయంతి వేడుకలు

**దశ, సూర్యాపేట ప్రతినిధి:** దేశంలో సాంకేతిక విప్లవం తీసుకొచ్చిన ఘనత రాజీవ్ గాంధీదే అని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి లు అన్నారు. స్వర్గీయ మాజీ ప్రధాని, భారత రత్న రాజీవ్ గాంధీ 81వ జయంతి సందర్భంగా సూర్యాపేట పట్టణంలోని జమ్మిగడ్డలో రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

**వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్ ఆధ్వర్యంలో**

దేశంలో ఐటీ, టెలికాం రంగాలను అభివృద్ధిలోకి తీసుకువచ్చిన ఘనత రాజీవ్ గాంధీదే అని వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి నివాసంలో స్వర్గీయ మాజీ ప్రధాని, భారత రత్న రాజీవ్ గాంధీ 81వ జయంతి సందర్భంగా రాష్ట్ర నాయకులు ముదిరెడ్డి రమణారెడ్డి, డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్ లతో కలిసి రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జ్యోతికరుణాకర్, వల్లాస్ దేవేందర్, నిమ్మల వెంకన్న, పిల్లల రమేష్ నాయుడు, యాట ఉపేందర్, కుంచం అంజయ్య, కర్ణాకర్ రెడ్డి, ధర్మానాయక్ తదితరులు పాల్గొన్నారు.

**తుంగతుర్తి మండలం కేంద్రంలో:** కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఆసుపత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా స్టేట్ కోఆర్డినేటర్ కొండారాజు, రామాలయం గుడి చైర్మన్ ఏనగందుల సంజీవ, జిల్లా కాంగ్రెస్ నాయకులు కలకోట్ల మల్లేష్, ఆకారపు ముత్తిలింగం, మిరియాల శ్రీను, కొమ్ము దేవదానం తదితరులు పాల్గొన్నారు.

# ....రిజిస్ట్రేషన్ ధరలు

మొదటి పేజీ తరువాయి

చూపిస్తున్నారు. భూముల ధరల పునఃసమీక్షలో తీసుకున్న నిర్ణయం రాష్ట్ర ప్రభుత్వానికి సంవత్సరానికి అదనంగా ₹2,000 కోట్ల నుంచి ₹2,500 కోట్ల వరకు ఆదాయం తెస్తుందని అంచనా వేశారు. ఈ పెంపు అవసరమని, హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ రంగంలో అసలు రేట్లతో బిజినెస్ జరుగుతుందని ఉన్నతాధికారులు భావిస్తున్నారు. గత మూడేళ్లుగా ఐటీ, ఫైనాన్షియల్ సేవలకు డిమాండ్ పెరిగిన కారణంగా ఇళ్ల ధరలు వేగంగా పెరిగాయి. ఈ పునఃసమీక్ష భూముల రిజిస్ట్రేషన్లలో పారదర్శకత తీసుకొస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. ఈ ప్రతిపాదనకు ముందుగా డెవలపర్లు, రియల్ ఎస్టేట్ రంగానికి చెందిన స్టేక్‌హోల్డర్లు వ్యతిరేకత వ్యక్తం చేశారు. రిజిస్ట్రేషన్ విలువలు పెరగడం వలన రియల్ ఎస్టేట్ డిమాండ్ తగ్గిపోతుందని ప్రభుత్వానికి తెలిపారు. కొనుగోలుదారులు అధిక ధరల వలన ఇళ్లు కొనరని కాంట్రాక్టర్లు, బిల్డర్లు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విధంగా భూముల ధర పెరుగుదల తాత్కాలిక ప్రభావం చూపుతుందని.. పెట్టుబడులు పెరిగి రియల్ ఎస్టేట్ కు మళ్లీ బూమ్ వస్తుందని అధికారులు దీమా వ్యక్తం చేశారు.కొత్త రేట్లకు సంబంధించిన అధికారిక నోటిఫికేషన్ త్వరలో విడుదల కానుంది. స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తైన వెంటనే పెరిగిన భూముల ధర అమలు చేస్తారని అంచనా. విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం, ఈ మార్పు లావాదేవీల సంఖ్యపై ప్రభావం చూపినా, దీర్ఘకాలంలో మార్కెట్ రేట్లు, ప్రభుత్వ రికార్డుల మధ్య వ్యత్యాసాని తగ్గిస్తుంది. దేశంలో ముఖ్యమైన రియల్ ఎస్టేట్ బూమ్ ఉన్న నగరాలలో హైదరాబాద్ ఒకటి. నివాస, వాణిజ్య రంగాల్లో ఎప్పుడూ డిమాండ్ ఎక్కువగానే ఉంటుంది. అయితే ప్రభుత్వం ఆదాయాన్ని పెంచుకునే మార్గాలను అన్వేషించడంతో పాటు మార్కెట్లో భూమి ధరలు, రిజిస్ట్రేషన్ భూమి ధరల్లో వ్యత్యాసం తగ్గించి పారదర్శకత తీసుకురావాలని భూముల ధరల పెంపుపై రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది.